క్లుప్తంగా...

అమ్మవారికి ప్రత్యేక పూజలు



బోడుప్పల్: పెంటారెడ్డి కాలనీలోని శ్రీనిమిషాంబదేవికి ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈసందర్భంగా విఘ్నేశ్వర పూజ, పంచామృత, సుగంధ ద్రవ్యాలత అభిషేకం, చండీ హోమం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు మహిళమణులచే సామూహిక కుంకమార్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితాలు



విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేసిన గంగరాజు

బోడుప్పల్: విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని జేజీఆర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గంగరాజు అన్నారు. బృందావన్ కాలనీలోని జేజీఆర్ ఉన్నత పాఠశాల 2022–23 విద్యా సంవత్సరానికి సంబంధించిన 1వతరగతి నుంచి 9వ తరగతి వరకు ఫలితాలను విడుదల చేశారు. ఈసందర్భంగా మెరుగైన ఫలితాలను సాధించిన విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న డిప్యూటీ మేయర్

బోడుప్పల్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముందుందని బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్ అన్నారు. చెంగిచర్ల గాంధీనగర్ కాలనీలో రామంతాపూర్ హోమియోపతి కాలేజీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు సంచాలకులు లింగరాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పొన్నం అనిల్‌కుమార్, డాక్టర్లు పాల్గొన్నారు.

కెప్టెన్ వీర రాజారెడ్డి పార్కు నూతన కమిటీ ఎన్నిక



హబ్సిగూడ : హబ్సిగూడ, రవీంద్రనగర్ కాలనీలోని కెప్టెన్ వీరా రాజారెడ్డి పార్కు నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఆర్.వి.శేఖర్, ప్రధాన కార్యదర్శిగా రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్‌రెడ్డి, రవీంద్రరావు, ఫ్రెండ్స్ సెక్రటరీగా ప్రభాకర్‌రెడ్డి, ఎస్.జయచంద్రారెడ్డి, కోశాధికారిగా విఠల్‌రెడ్డి, సభ్యులుగా వి.సరళ, కల్పన, సుఖేందర్, జైపాల్‌రెడ్డి, సుఖ జీవన్ రెడ్డి, రామారావు, నాగేష్, విద్యాధర్‌రెడ్డి, రాజారాం తదితరులు ఎన్నికయ్యారు.

పద్మశాలి సంఘం కార్యవర్గం ఎన్నిక



రామంతాపూర్ : పద్మశాలి సంఘం సమావేశం ఆదివారం సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిక్కా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గుండ్ల రవీందర్ కుమార్, ట్రెజరర్లుగా చింతల సత్యనారాయణ, గుర్రం మురళీ, ఉపాధ్యక్షులుగా గంజి వెంకటేశం, వీరేశం, ఉపేందర్, వెంకటేశం, పెంటయ్య, సంయుక్త కార్యదర్శిగా శేఖర్, ప్రకాష్, నారాయణ దాస్, సెక్రటరీగా వేణు, శ్రీమన్నారాయణ, యాదగిరి, ప్రధాన సలహాదారులుగా వనం యాదగిరి, రాపోలు భిక్షపతి, ప్రవీణ్‌తో పాటు మరో 11 మంది ఎంపికయ్యారు.

మహనీయుల విగ్రహాల ప్రారంభోత్సవానికి సిద్ధం

● గుండ్లపోచంపల్లి మినీ ట్యాంక్ బండ్‌పై నేతల విగ్రహాలు ● మున్సిపల్ కార్యాలయం ఎదుట 26 అడుగుల అంబేడ్కర్ విగ్రహం





మిని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన నేతల విగ్రహాలు

మేడ్చల్: గుండ్లపోచంపల్లిలోని మినీట్యాంక్ బండ్‌పై రూ.కోటి వ్యయంతో ఏర్పాటు చేసిన నేతల విగ్రహాలు ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్నాయి. గుండ్లపోచంపల్లి నారం చెరువు కట్టను 2018లో నాటి సర్పంచ్ ఈశ్వర్ హయాంలో మినీ ట్యాంక్ బండ్‌గా మార్చారు. 2019 లో సర్పంచ్ రూ.కోటి రూపాయలను తన చేతి విరాళం ద్వారా వెచ్చించి మున్సిపల్ కార్యాలయం ఎదుట 26 అడుగుల అంబేడ్కర్ విగ్రహం, జాతికి సేవలు చేసిన పీవీ నర్సింహ్మారావు, సి.నారాయణరెడ్డి, జయశంకర్, జగ్జీవన్‌రామ్, వివేకానందా, జ్యోతిబాపూలే, చాకలి ఐలమ్మ, తెలంగాణ తల్లి, ఝన్సీ లక్ష్మీబాయి, కోమరంభీం, ఎన్‌టీఆర్, గ్రామ మొదటి సర్పంచ్ కొండా వెంకట్రాంరెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఆయన విరాళంతో ఏర్పాటు చేసిన విగ్రహాలను వివిధ కారణాలతో ప్రారంభించకపోవడంతో ఈ నెల 7వ తేదీన ప్రారంభించడానికి ముహూర్తం ఖరారు చేశారు.

అందంగా ముస్తాబు..

మినీ ట్యాంక్ బండ్‌పై నేతల విగ్రహాలు ఏర్పాటు చేయడంతో చెరువు కట్టకే అందం వచ్చింది. విగ్రహాలను అందంగా తయారు చేయించి ముస్తాబు చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎత్తైన 26 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయా విగ్రహాలకు దండలు వేయడానికి మెట్లు సైతం ఏర్పాటు చేశారు.

నేతల జీవితం ఆదర్శం కావాలని..



దేశానికి నేతలు తమ జీవితాలను త్యాగం చేశారని వారి త్యాగాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండాలని విగ్రహాలను ఏర్పాటు చేశాం.సీఎం కేసీఆర్ స్ఫూర్తితో 26 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశాం. ఈ నెల 7వ తేదీన మంత్రి మల్లారెడ్డి, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభిస్తాం.

– ఈశ్వర్, గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్

బ్యాంక్ కాలనీ నూతన కార్యవర్గం ఏర్పాటు



మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. కాలనీ అధ్యక్షుడిగా బొడ్డు వెంకటేశ్వర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాదా శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శిగా బెజాడు అంజయ్య, కోశాధికారి శివశంకర్, ఉపాధ్యాక్షులుగా ఎస్.కనకయ్య, వి.రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం కాలనీ అధ్యక్షులు మాట్లాడుతూ..కాలనీ సంక్షేమాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

సచివాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మేయర్



మంత్రిని అభినందిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి సహకార బ్యాంక్ డైరెక్టర్ జడిగె రమేష్‌యాదవ్, మోతే రాజు పాల్గొన్నారు. కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి ఏర్పాటు చేసిన నూతన చాంబర్‌లో కొలువుతీరగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

సర్వీస్ సెంటర్ తరలించాలి



న్యూ మిర్జాల్‌గూడలో పర్యటిస్తున్న బీజేపీ నాయకులు

గౌతంనగర్: రాజానగర్, వెంకటాద్రినగర్, న్యూ మిర్జాల్‌గూడ తదితర ప్రాంతాలలో ఆదివారం బీజేపీ నాయకులు పర్యటించారు. ఇటీవల కురిసిన వర్షానికి వర్షపు నీటితోపాటు మోటార్స్ సర్వీసింగ్ సెంటర్ నుండి వ్యర్థ పదార్థాలు, ఆయిల్ రావడంతో పలు ఇళ్లలోకి వర్షపు నీటితో పాటు ఆయిల్ చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.దీంతో బీజేపీ నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు ఎస్. లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ పర్యటించారు.

మోదీ ధర్మవాని మన్‌కీ బాత్



మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న కార్పొరేటర్ తదితరులు

రామంతాపూర్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వందవ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ స్థానిక బీజేపీ కార్యాలయంలో కార్యకర్తలతో, నేతలతో కలిసి టీవీలో వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ఉప్పల్: ఆదివారం ఉప్పల్ డివిజన్ చర్చికాలనిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ముఖ్య అతిథిగా ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించారు. చర్చి కాలని అధ్యక్షుడు సుధాకర్, తామస్, అలెగ్జాండర్, చిన్నారావు, సాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం..

కుషాయిగూడ: అనారోగ్యంతో మృతిచెందిన నాగర్జుననగర్ కాలనీకి చెందిన తెలంగాణ ఉద్యమనాయకురాలు మల్లెబోయిన గంగమ్మ కుటుంబ సభ్యులకు బీఎల్‌ఆర్ ట్రస్టు ప్రతినిధులు ఆర్థికసాయం అందజేశారు. ట్రస్టు చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన ట్రస్టు ప్రతినిధి నేమూరి మహేష్‌గౌడ్ 10 వేల ఆర్థికసాయం అందజేశారు.

అవుషాపూర్ అధ్యక్షుడిగా సల్మాన్‌ఖాన్



ఘట్‌కేసర్: కాంగ్రెస్ పార్టీ అవుషాపూర్ అధ్యక్షుడిగా సల్మాన్‌ఖాన్ నియమితులయ్యారు. గ్రామంలో ఆదివారం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, వెంకటేశ్, భానుగౌడ్, చిన్న యాదవ్, మహేశ్‌యాదవ్, సాయిగౌడ్, రాజునాయక్, మున్నా, మదార్, బడేసాబ్, ఇమామ్, అక్బర్, జహంగీర్, సైదులు పాల్గొన్నారు.



నగరంలో ఆదివారం రాష్ట్ర సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

సెక్యూరిటీగార్డు ఆత్మహత్య

కుషాయిగూడ: ఓ పరిశ్రమలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డు ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందిన సంఘటన శనివారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన మేరకు.. అస్సాం రాష్ట్రం, దోపెయి గ్రామానికి చెందిన రొకిక్రో(22) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి చిన్న చర్లపల్లిలో నివాసముంటూ చాకోకార్వ్ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా పనిలో చేరాడు. అయితే పనిచేసే కంపెనీలోని డ్రెసింగ్ రూంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య ఉంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అక్కడ లభ్యమైన ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం





అగ్ని ప్రమాదం జరిగిన భిక్షపతి ఇల్లు

మేడ్చల్: మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో విద్యుదాఘాతంతో ఓ ఇల్లు దగ్ధమైంది. బాధితుల వివరాల ప్రకారం.. రావల్‌కోల్ గ్రామంలో తలారి భిక్షపతి తన కుటుంబంతో కలిసి నివాసముంటున్నాడు.ఆదివారం ఉదయం ఆరు గంటలకు తన భార్యతో కలిసి కూతురు ఇంటికి వెళ్లారు. 8 గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి మంటలు రాగా స్థానికులు గమనించి నీళ్లు పోస్తూ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది పూర్తిగా మంటలను ఆర్పేశారు. అప్పటికే ఇంట్లో ఉన్న వంట సామగ్రి, ఫర్నీచర్, అల్మారా దుస్తులు, ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. గ్రామంలో భిక్షపతికి ఖాళీ స్థలం ఉండటంతో ఇల్లు నిర్మించుకోవాలే తపనతో రూ.70వేల వరకు జమచేసి అల్మారాలో దాచుకున్నాడు. అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో ఇంటితో పాటు ఇంట్లో ఉన్న నగదు అగ్గిపాలయిందని బాధితులు వాపోతున్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

కుషాయిగూడ: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో పొందిన ఓ వృద్ధుడు శనివారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 27న జవహర్‌నగర్‌కు చెందిన కొప్పుల లింగయ్య(65) అనారోగ్యం కారణంగా వైద్య పరీక్షలు కోసం చక్రిపురంలోని ఆసుపత్రికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం వృద్ధుడిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గాయపాలైన వృద్ధుడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వృద్ధుడికి గుండెపోటు వచ్చి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా ఆరాధన మహోత్సవాలు



ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న మాజీ మేయర్ బొంతు రాంమోహన్ తదితరులు

కుషాయిగూడ: పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 330వ ఆరాధన మహోత్సవాలను ఆదివారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ మాజీ మేయర్ బొంతు రాంమోహన్, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, బీజేపీ నేత రాంప్రదీప్‌లు హాజరై వీరబ్రహ్మం విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వారు పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణసంఘం ప్రతినిధులు బ్రహ్మచారి, కేశవరం ఆంజనేయులుచారి, నూతలపాటి మల్లికార్జున్, సమ్మని మురళీచారి, శ్రీనివాసచారి, సత్యనారాయణచారి, ప్రభాకర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పీఠికతో అందరికీ సమాన అవకాశాలు



లోతుకుంట అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రమాణం చేస్తున్న దృశ్యం

అల్వాల్: రాజ్యాం పీఠిక దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి సమాన హక్కులు అవకాశాలు కల్పించిందని భీమ్ మిషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ డి. సర్వయ్య అన్నారు. అల్వాల్‌లోని లోతుకుంట చౌరస్తాలో ఉన్న బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి ప్రతి ఆదివారం జ్ఞానమాల వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని విశ్వరత్న బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని ప్రతి అంశం దేశంలోని అందరి పౌరులకు సమాన అవకాశాలు కల్పించిన ఘనత అంబేద్కర్‌కు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పిఎల్‌జి. శంకర్ భారత రాజ్యాంగంలోని పీఠికను చదివి అందరి చేత ప్రమాణం చేయించారు.

మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ నేతలు



మల్లాపూర్: మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమం నేతాజీ సుభాష్ చంద్రబోస్ శక్తి కేంద్రం ఇన్‌చార్జి రాగిరి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాచారంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ప్రసంగాన్ని టీవీ ముందు కూర్చొని విన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, లోకేష్, డివిజన్ అధ్యక్షులు ప్రకాష్, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

ఉప్పల్: ఉప్పల్ మిని శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ నృత్యోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ గురువులు పద్మకళ్యాణ్ శంభు కింకిణి, నృత్య ఉత్సవాన్ని నిర్వహించారు. భరతనాట్యం, ఒడిసి, కూచిపూడి, కథక్ నృత్య రీతుల్లో ప్రదర్శనలు ప్రసిద్ధ కళాకారులు ఇచ్చారు.



డేటా విశ్లేషణకు వెబ్ స్క్రాపింగ్ కీలకం



సదస్సులో పాల్గొన్న మున్‌మున్ దాస్‌తో విద్యార్థులు, అధ్యాపకులు

ఘట్‌కేసర్: డేటా విశ్లేషణకు వెబ్ స్క్రాపింగ్ కీలకమని ఆటోమిషన్ నవకల్పన ప్రిన్సిపల్ మున్‌మున్ దాస్ అన్నారు. వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ(ఏయూ)లో 'వెబ్ స్క్రాపింగ్' అనే అంశంపై ఏఐ2 అనుసంధానంతో ఆదివారం నిర్వహించిన కృత్రిమ విభాగం సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వెబ్ స్క్రాపింగ్ అనేది వెబ్ సైట్‌ల నుంచి వివిధ రకాల డేటాను సేకరించి స్ప్రెడ్ షీట్‌లోకి మారుస్తుందన్నారు. భవిష్యతులో వెబ్ స్క్రాపింగ్‌లో మరిన్ని మార్పులు రానున్నాయని, దీంతో ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓడీ మల్లికార్జున్, విక్టర్ డేనియర్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి



జెండావిష్కరణలో పాల్గొన్న చంద్రారెడ్డి

కీసర: నాగారం మున్సిపాలిటీ కార్మిక సంఘంలో ఆదివారం బీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతీయ మజ్దూర్ సంఘ్ జెండావిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్లచంద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ పరిధిలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులుగౌడ్, అన్నంరాజు సురేష్, ధనంజయ, రాము, ఎర్ర పురుషోత్తం, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం..

కీసర: నాగారం మున్సిపాలిటీలో ఆదివారం సత్యనారాయణకాలనీ పార్కులో శ్రీధరణి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన వారికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేషయాదవ్, తేళ్లశ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

బడుగులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఘట్‌కేసర్: బీసీ, ఎస్సీ, ఎస్టీలు తమ ఓటు తమకే వేసుకొని రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని మర్పల్లిగూడ స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు శ్రీశైలం అన్నారు. పట్టణంలో ఆదివారం ప్రభుద్ధ భారత్ ఇంటర్‌నేషనల్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించిన కార్యక్రమానికి స్వామి వివేకానంద యూత్ ఉపాధ్యక్షుడు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి హరి, కోశాధికారి కొండల్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేడ్కర్ సబ్బండ వర్గాల నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌కుమార్, నర్సింగ్‌రావు, శివకుమార్, చందు, గణేశ్, అంజయ్య, మహిపాల్, వెంకటేశ్వర్‌రావు, సచిన్, సాయిచరణ్, రఘు పాల్గొన్నారు.

మ్యాన్‌హోళ్లు నిర్మించడం లేదని నిరసన

మేడ్చల్: మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో నిర్మిస్తున్న రోడ్డులో మ్యాన్‌హోల్స్ నిర్మించడం లేదని గ్రామస్తులు ఆందోళనకు దిగారు.రోడ్డును నాసిరకంగా నిర్మిస్తున్నారని రోడ్డులో మ్యాన్‌హోల్స్ నిర్మించకుండా గుంతలను వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యపై దృష్టి సారించాలని రవి, శ్రీశైలం యాదవ్, నాగరాజు, చారీ, ప్రభాకర్, మున్వర్‌అలీ, కిషన్‌నాయక్ డిమాండ్ చేస్తున్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376 9912220571
9912225470 9505507657